జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 1 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 6

## వీరు మారరూ..!



**నెలకొండపల్లి, జులై 31 ప్రజా జ్యోతి:** రోడ్లు దెబ్బతింటే మాందుకు అనుకుం టున్నారోమో కానీ పుల్ వీల్స్ తో రోడ్లు పై ట్రాక్టర్లు నడిపి రహదారులను ధ్వం సం చేస్తున్నారు. మం డలంలోని మంగాపు రంతండా, నాచేపల్లి, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో దుక్కుల సమయం కావటం తో ట్రాక్టర్లు పుల్ వీల్స్ తీయకుండానే రోడ్లపై వెళ్తున్నారు. దీంతో రహ దారులు దెబ్బతింటున్నాయి. అంతే కాక రోడ్లపై ట్రాక్టర్లు వెళ్లే సమయంలో మిగతా వాహనాలకు ఇబ్బం దిగా మారు తోంది. ఈ విషయంపై పలుమార్లు డ్రైవ ర్లకు చెప్పినా పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. కనీసం సం బంధిత అధికారులు తమకేమీ పట్టనటు గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని పలు వురు కోరుతు న్నారు. చర్యలు తీసుకుం టారో లేదో వేచి చూడాల్సిందే.



# రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి
- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి పిలుపు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు రాష్ట్ర సచివాలయంలో తన కార్యాలయంలో ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్లతో మంత్రిగారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ,ప్రజలు ముఖ్యం ప్రజా ప్రయోజనాలే ప్రధానంగా పేదోడి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యం గా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తన డివిజన్‌లో నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి వారి విశ్వాసాన్ని చూరగొనాలని, ప్రజా ప్రయోజనాలే

మిగతా 2 లో...

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలిప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో

మిగతా 2 లో...

## నకిలీ బంగారం ముఠా అరెస్ట్



- సీఐఎన్. సాగర్

**కారేపల్లి, జూలై 31, ప్రజాజ్యోతి:** కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు ఆభరణాలను తయారు చేసి బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ కొనుగోలు సంస్థలను మోసం చేస్తున్న ముఠాను కారేపల్లి పోలీసులు ప ట్టుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ నూనావత్ సాగర్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసులో ఇప్పటివరకు

మిగతా 2 లో...

## నీటి పారుదల అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేయాలి

- ఇరిగేషన్ డీఈఈ జె.పొట్టయ్య

**నేలకొండపల్లి, జూలై 31 ప్రజాజ్యోతి:** నీటిపారుదల అభివృద్ధి నేలకొండపలి సబ్ డివిజన్ లో పనులను శర వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ డివిజన్ డీఈఈ జె.పొట్టయ్య పేర్కొన్నారు. మండల కేంద్రం లోని సబ్ డివిజన్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... చెరువుమాధారంలో రూ40 లక్షలుతో తూముల వద్ద, ఆచార్లగూడెం లో



కెనాల్ కల్వర్టు కు రూ.3.8 లక్షలు, ఆరెగూడెం కెనాల్ కు రూ.6.48 లక్షలు, బుద్దారం తూములు మరమ్మతుల కు నిధులు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. పనులు త్వరలోనే

మిగతా 2 లో...

## నీటి పారుదల అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

ప్రారంభించనున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ లో కొత్తగా చెరువుమాధారం 1.2 ఎత్తిపోతుల పధకం కు నిధులు మంజూరైన్నట్లు తెలిపారు. మొదటి పథకం కు రూ.3.82 లక్షలు. రెండో పధకం కు 3.33 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ లష్కర్స్, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... కాలువ కట్టలపై చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాలు సమృద్ధిగా పడితే...నీరు వచ్చే అవకాశం ఉందన్నారు..అందుకు ముందే కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మంగాపురంతండా మేజర్ కాలువకట్ట పై-ప్రతీ ఒక్కరూ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కంప చెట్లు తొలిగించే పనులు చేపట్టాలని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ లు నరేష్, రుత్విక్, సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ బంగారం ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు రాగితో ఆభరణాలను తయారు చేసి వాటిపై బంగారు పూత పూసి అసలైన బంగారంలా కనిపించేలా తయారు చేసేవారన్నారు. అనంతరం నకిలీ ఆభరణాలను వివిధ బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందడంతో పాటు, ప్రైవేట్ గోల్డ్ కొనుగోలు సంస్థలను సైతం మోసం చేసి అక్రమంగా డబ్బు సంపాదించినట్లు విచారణలో తేలిందన్నారు.ఈ క్రమంలో ఇల్లెందు ముత్తుట్ ఫైనాన్స్ లో 52 గ్రాముల బంగారం పెట్టించి రూ. 3.90 లక్షలు తీసుకున్నారు. దానిని రిలీజ్ చేయించడానికి ప్లాన్ చేసి హైదరాబాద్ లోని “మన గోల్డ్ కంపెనీ” ని సంప్రదించి వారి ప్రతినిధి ద్వారా మరో రూ.5.80 లక్షలు తీసుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి కారు, రూ.15 వేల నగదు, మొబైల్ పోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుల ను సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోత్ సునీల్ కుమార్, సింగరేణి మండల కేంద్రానికి చెందిన ముందాడా రామ్ చందర్ గా గుర్తించిన ట్లు తెలిపారు. మరో వ్యక్తి సూర్యతండాకు చెందిన దారవత్ రాకేష్పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కారేపల్లి, కామేపల్లి ఎస్ఐలు భైరు గోపి, శ్రీకాంత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. స్థానికంగా పరిష్కరించలేని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరపున తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో రూ.100 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అనంతరం రెండో విడతలో మరో రూ.100 కోట్లు కేటాయించి మిగిలిన మౌలిక వసతుల పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థలాలను గుర్తించాలని సూచించారు. స్థలాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అత్యాధునిక వసతులతో స్మశాన వాటికలను నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో ఆధునిక బస్సు షెల్టర్లను కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములను గుర్తించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకుఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పారదర్శక పాలనకు ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా

# రాజకీయ పార్టీలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు.గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి.హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు,బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు,అధికారులు, పాల్గొన్నారు.

## కమ్యునిస్టు నేత ముత్తయ్యకు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**చింతకాని జులై 31ప్రజాజ్యోతి :** సీపీఐ నాయకులు బస్వాపురం గ్రామానికి చెందిన బుర్ర ముత్తయ్య శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు.ఆయనమరణ వార్త తెలుసుకున్న పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్బస్వాపురం చేరుకొని ముత్తయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ముత్తయ్య బ్రతికినంతకాలం ఎర్రజెండాను ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు.ముత్తయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు,సహాయ కార్యదర్శి మార్గం శ్రీను,గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు,శాఖ కార్యదర్శి నర్సింహారావు, ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు,నాయకులు యాలాద్రి,సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్ లు పంపిణీ

- ముదిగొండ గ్రామ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్



**ముదిగొండ జూలై 31( ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్ లను పంపిణీ చేసిన సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపసర్పంచ్ చేకూరి పార్వతి, వసతిగృహం వార్డెన్ శ్రీలక్ష్మి, తునికిపాటి రూప, మెట్టెల సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

- ఎంపీడీవో కార్యాలయం ముందు ఈజీఎస్ ఉద్యోగులు



**సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి)** గత మూడు నెలల నుండి జీతాలు చెల్లించకపోవటంతో ఉపాధి హామీ ఉద్యోగులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఉద్యోగులు, టెక్నికల్ అసిస్టెంట్లు నల్ల బ్యాడ్జీలతో ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీవో బాబురావు మాట్లాడుతూ ప్రతినెలా మొదటి తారీఖున జీతాలు పడే విధంగా ఉండాలని, పే స్కేలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగికి ఎన్ని సౌకర్యాలు ఉన్నాయో మాకు వర్తించేలా ఉండాలని, సంవత్సరాల తరబడి ట్రాన్స్ఫర్స్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, ప్రమోషన్స్ లేవని, ఇంక్రిమెంట్లు లేవని, మాకు ట్రాన్స్ఫర్స్ కూడా అమలు చేయాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. జీతాలు సక్రమంగా రాకపోవడంతో పిల్లలను సక్రమంగా చదివించుకోలేక, ఇబ్బందులు పడుతున్నామని, గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులను కలిసి విన్నవించామని ఎవరు పట్టించుకోవటం లేదని, ఇలా పట్టించుకోకుండా ఉంటే ఆగస్టు 16 నుండి సమ్మెను ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి నాగ శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్లు విజయమ్మ, వీరభద్రరావు, వెంకటేశ్వరరావు, కంప్యూటర్ అసిస్టెంట్ రాంబాబు, సత్యనారాయణ లు ఉన్నారు.

## మల్లన్నపాలెం గ్రామంలో 100% సర్ కార్యక్రమం విజయవంతం



**ముదిగొండ జూలై 31(ప్రజా జ్యోతి )** మల్లన్నపాలెం గ్రామం బూత్ నెంబర్ 33లో బి ఎల్ ఏ యలగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 100% పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు & మాజీ సర్పంచ్ చిలకల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగ హుస్సేన్ ఖాన్ ,ఉపాధ్యక్షులు ఏనబోయిన ముత్తయ్య, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిలకల ఉపేందర్,బి ఎల్ ఒ అధికారి & పంచాయతీ కార్యదర్శి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పూర్తి అయ్యేవరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య, నియోజకవర్గం సర్ ఇంచార్జ్ మల్లెల అజయ్,మండల ఇంచార్జ్ భూక్య ధర్మానాయక్ , క్లస్టర్ ఇంచార్జ్ పొదిల గోపి చంద్ వీరందరూ గ్రామ స్థానిక బి ఎల్ ఒ & బి ఎల్ ఏ మరియు స్థానిక నాయకులను మానిటరింగ్ చేస్తూ విజయవంతం చేయడం జరిగింది.

# హస్మిత పుట్టినరోజును సేవా కార్యక్రమం నిర్వహించిన వందనం సర్పంచ్

- ఆవుల నాగేశ్వరరావు కుటుంబం



**చింతకాని జులై 31ప్రజాజ్యోతి** :వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు చిన్న కుమారుడు ఆవు ల వినోద్ –సతీమణి సంధ్య దంపతుల ఏకైక కుమార్తె హస్మిత పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవకు అంకితం చేస్తూ ఆదర్శప్రాయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా సమీపంలో ఉన్న మేఫీ మానసిక వికలాంగుల కేంద్రం & అనాధల ఆశ్రమాన్ని సందర్శించిన కుటుంబ సభ్యులు, అక్కడ ఆశ్రయం పొందుతున్న మానసిక వికలాంగులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు, మతిభ్రమించిన నిరాశ్రయులకు ప్రత్యేకంగా భోజన విందు ఏర్పాటు చేశారు.సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు స్వయంగా ప్రతి ఒక్కరికి ప్రేమతో భోజనం వడ్డించి,వారితో కలిసి నేలపై కూర్చొని భోజనం చేయడం అందరినీ హృదయానికి హత్తుకుంది.పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి, అవసరమైన వారికి అన్నదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటిన ఈ కుటుంబాన్ని ఆశ్రమ నిర్వాహకులు, స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ,సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. చిన్నారి హస్మితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

## పాలేరు డివిజన్ ఆత్మా కమిటి మాజీ చైర్మన్ మృతి



**నేలకొండపల్లి, జులై 31 ప్రజా జ్యోతి** : పాలేరు డివిజన్ ఆత్మా కమిటి మాజీ చైర్మన్ జోగుపర్తి వీరభధ్రయ్య (85) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడు కు కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన వీరభద్రయ్య మృతి పట్ల పలువురు సంతాపం ను ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర–కార్యదర్శి జెర్రిపోతుల అంజని: మేకల వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రాజేష్. జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు సంతాపం ను ప్రకటించారు.

## గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ నారపోగు శ్రీను ఆకస్మిక మృతి

- మృతుని కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు
- రూ.10,000 తక్షణ ఆర్థిక సాయం



**చింతకాని జులై 31ప్రజాజ్యోతి** :మండలం వందనం గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ నారపోగు శ్రీను ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు శ్రీను నివాసానికి వెళ్లి శ్రీను భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు. మానవత్వాన్ని చాటుతూ, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 నగదును తక్షణ సాయంగా అందించి కుటుంబానికి అండగా నిలిచారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ తమకు తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామ సేవలో నిబద్ధతతో పనిచేసిన నారపోగు శ్రీను మరణం గ్రామానికి తీరని లోటని సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అయినాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అమర్లపూడి శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్నం చిన్న శంకరరావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మోయిన్,వార్డు సభ్యులు పంతంగి వెంకన్న,లకావత్ సత్య నారాయణ,ఆవుల నాగమణి, ఆవుల హరీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని నారపోగు శ్రీనుకు ఘన నివాళులర్పించారు.

## విబిజి-ఆర్‌జి పథకం సిబ్బంది పెన్‌డౌన్.. ప్రధాన డిమాండ్ల సాధనకు నిరసన

- పే స్కేలు అమలు చేయాలని ఉద్యోగుల డిమాండ్
- సకాలంలో జీతాలు, ఆరోగ్య బీమా కల్పించాలని విజ్ఞప్తి
- ఎఫ్‌టీఈ కన్వర్షన్‌కు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్న సిబ్బంది



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి జూలై 31.** విబిజి–ఆర్‌జి పథకం కింద పనిచేస్తున్న సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమ్మెలో భాగంగా శుక్రవారం పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ తమకు పే స్కేలు అమలు చేయాలని, ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాలని, అందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బేర్‌ఫుట్ టెక్నీషియన్లను ఎఫ్‌టీఈ గా మార్చాలని, ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లను కూడా ఎఫ్‌టీఈలుగా నియమించాలని, కార్యాలయ నిర్వహణ సిబ్బంది వేతనాలను పెంచాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏపీఓ నరసింహారావు, టెక్నికల్ అసిస్టెంట్లు మనోహర్ రావు, మోహన్ రావు, రమాదేవి, బీఎఫ్‌టీలు కళ్యాణ్, సురేష్, కంప్యూటర్ ఆపరేటర్లు హరిగోపాల్, చిన్నారావు, అటెండర్ రిబ్కా తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## కనకాల గీత పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం



**చింతకాని జులై 31ప్రజాజ్యోతి** :కనగాల గీత ఏంఎస్ సి,ఏంఈడి పదవి విరమణ సన్మాన మహోత్సవ శుభాకాంక్షలు మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన కనగాల గీతను శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ మెంబర్ షేక్ మీరాసాహెబ్ మాజీస్కూల్ చైర్మన్ పెంటి రామారావు గ్రామ పెద్దలు బద్రి ఖాసిం నంద్యాల అప్పారావు మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిరంజీవి నాయుడు ఉపాధ్యాయులు బిక్షం నజీర్ కిషోర్ శ్రీదేవి వరలక్ష్మి గ్రామ పెద్దలు , తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు ధర్నా.. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఐ ఎన్ టి యు సి కోటేశ్వరరావు




**సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి)** కొత్తగూడెం,సత్తుపల్లి ఇన్‌చార్జి ఎండి రజాక్, ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, ఆగస్టు 1 శనివారం జరగబోయే జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా, నిరసన కార్యక్రమానికి, సత్తుపల్లి ఏరియాలోని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా బొగ్గు బ్లాక్ సింగరేణి మాత్రమే అప్పగించాలని, ప్రైవేటు వాళ్లకు అప్పగిస్తే ఉపాధి కోల్పోతామని, సింగరేణి అ ప్పగించడం వలన ఉద్యోగులకు మంచి అవకాశాలు ఉంటాయని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను, ఉద్యోగులను ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండేటి షడ్రక్ బాబు, జె వి ఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు, సందీప్, దాసరి శ్రీనివాస్, అశోక్, ఇక్బాల్, దా వుద్, నరేందర్,రాజు, నాగేశ్వరరావు, రమేష్, సకినాల సమ్మయ్య, కొమరయ్య తో పాటు ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చల్లగుళ్ళను పరామర్శించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి జూలై31 (ప్రజా జ్యోతి)** సత్తుపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని ఫిలింనగర్ లో గల అపోలో హాస్పిటల్ లో మైనర్ సర్జరీ చేపించుకున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అపోలో హాస్పిటల్ కి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై క్షుణ్ణంగా తెలుసుకొని,మంచి చికిత్స,త్వరగా కోలుకోవాలని అన్నారు. మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## ప్రతీ ఇల్లు పచ్చదనంతో కళకళలాడాలి



**నేలకొండపల్లి, జూలై 31 ప్రజా జ్యోతి:** ప్రతీ ఇల్లు పచ్చదనంతో కళకళలాడాలని ఆచార్లగూడెం పంచాయతీ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ సూచించారు. మండలం లోని ఆచార్లగూడెం పంచాయతీలో శుక్రవారం హరిత హారం లో భాగంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామం అంతా పచ్చదనంతో నిండాలన్నారు. ఇళ్లకు అందించిన మొక్కలను ప్రతీ ఒక్కరూ నాటటమే కాకుండా వాటని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం ను అందించేందుకు చెట్ల ను పెంచాలని సూచించారు. రహదారుల వెంట కూడ ఇరువైపులా మొక్కలు నాటి పచ్చని తివాచీ పరిచినట్లు గా ఉండేలా కార్యచరణ ను రూపొందించాలని సూచించారు. హరితహారం కార్యక్రమం కు . 'పాలకవర్గం తో పాటు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల కార్యదర్శిని కలిసిన గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్



**ప్రజాజ్యోతి ఖమ్మం ప్రతినిధి జూలై 31:** హైదరాబాద్ : తెలంగాణ గురుకులాల అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు వివిధ సమస్యలకు తక్షణమే పరిష్కారం కనుక్కోవాలని కోరుతూ గురుకులాల కార్యదర్శి శారద కంభంపాటిని టిజిపిఏ బృందం ఈరోజు శుక్రవారం మాసబ్ ట్యాంక్ లోని కార్యదర్శి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య వైద్యం విద్యార్థులకు అందడం లేదని గురుకులాల్లో పూర్తిగా నిర్లిప్తత నెలకొన్నదని అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా స్పష్టమవుతుందని దీనికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దీనికి స్పందించిన కార్యదర్శి మాట్లాడుతూ త్వరలో సాంఘి క సంక్షేమ ముఖ్య కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి టీజీపీఏ బృందాన్ని ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిపిఏ వ్యవస్థాపకులు మోతుకూరు యాదయ్య రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్ ప్రధాన కార్యదర్శి వరకాల విజయకుమారి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామగళ్ళ నరేష్ జాయింట్ సెక్రెటరీ కోండ్ర లావణ్య కోశాధికారి చింత వెంకట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుల అశోక్ కుమార్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

- **కలెక్టర్ ను కలిసిన రాయగూడెం సర్పంచ్ వేణు**



**నేలకొండపల్లి, జూలై 31 ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీ లో నెలకొన్న వివిధ సమస్యల ను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు వినతి పత్రం అందించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్ లో కలిసి వివిధ సమస్యలను వివరించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పై నెలకొన్న వివాదం ను తెలియజేశారు. సమస్యను పరిష్కరించి భవన నిర్మాణం ను వెంటనే చేపట్టేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు బోయిన నరసింహారావు, బోయిన కిట్టయ్య తదితరులు. పాల్గొన్నారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన సీవిల్ సప్లై అధికారి

- **సీతారాంపురం రేషన్ షాపు సీజ్**



**కారేపల్లి, జూలై 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం లో రేషన్ షాపులను ఖమ్మం రూరల్ సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ విజయబాబు శుక్రవారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం లో గల రేషన్ షాపును తనిఖీ చేయగా 128 క్వింటాల 37 కేజీలు వ్యత్యాసం రావడంతో రేషన్ డీలర్ ఈసం కృష్ణ పై 6 ఏ కేసు నమోదు చేసి రేషన్ షాప్ ను సీజ్ చేశారు. దీని నిర్వహణను సమీప డీలర్ ఎట్టె నాగేశ్వరరావుకు అదనపు బాధ్యతలు అప్పగించినారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర సమీక్ష సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు సాయికుమార్





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** యువజన కాంగ్రెస్ సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం లక్ష్యంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశాలు, 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, నిర్వహించిన ప్రతి సమావేశాన్ని డబ్ల్యుటి హెచ్ ఐ వైసీ యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు.అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించడం, SIR అంశంపై కార్యాచరణ చేపట్టడం, అలాగే ఆగస్టు నెలాఖరు నాటికి గ్రామ స్థాయి వరకు అన్ని యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి, యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వేజండ్ల సాయికుమార్ తెలిపారు.

## మత్స్యకారుల సొసైటీ పగ్గాలు కోట శ్రీనివాసరావు

- **యర్రబోయినపల్లి మత్స్య సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు**



**కల్లూరు, జులై 31:** ప్రజా జ్యోతి కల్లూరు మండలం లోని యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మత్స్యకారుల సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, మత్స్య శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ గుడివాడ విశ్వజిత్ సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడిగా కోటా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ఇనపనూరి నరసింహారావు, కార్యదర్శిగా తాళ్ల నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు గత 20 సంవత్సరాలుగా సొసైటీ కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తూ సభ్యులను సమన్వయం చేయడంలో సొసైటీ అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాల్లో చురుకైన పాత్ర పోషించినందున అధ్యక్షుడుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో సొసైటీ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమం కోసం పారదర్శకంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అందరి సలహాలు సూచనలను పరిగణలోనికి తీసుకొని సంఘాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగిశాల ప్రసాద్, కోట రవీంద్ర రావు, నల్లగట్ల వెంకటేశ్వరరావు, కోట రాములు, గొల్ల మందల సుందర్రావు, నల్లగట్ల లక్ష్మయ్య, మల్లాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ





**ఖమ్మం ప్రతినిధి జూలై31 (ప్రజా జ్యోతి)** స్థానిక ఖమ్మం జిల్లా ఉపాధి మరియు శిక్షణ కార్యాలయం నందు శ్రీ చుంచుల నాగరాజు ఖమ్మం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసు నందు డ్రైవర్ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం జిల్లా ఉపాధి అధికారి ఎన్ మాధవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి అధికారి కే శ్రీరామ్ రిటైర్డ్ జిల్లా ఉపాధి అధికారి దేవేందర్,మరియు జూనియర్ ఉపాధి అధికారి నాగమణి మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది వివిధ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది చెప్పు చుంచుల నాగరాజు కి ఉద్యోగ విరమణ ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసినారు.జిల్లా ఉపాధి అధికారులు మాట్లాడుతూ ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో ఆనందంతో కుటుంబ సమేతంగా సుఖశాంతాలు కలిగి ఉండాలని మనసారా కోరుకుంటున్నామని మీ సేవలు చిరస్మనీయమని మీ భవిష్యత్తు జీవితముచాలా ఆనందం గడపాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎండి హాకింటీ పంతులు మరియు బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన సయ్యద్ అమీర్ అలీ,ఎస్సై వి.హనుమంతరావు, ఏఎస్ఐజి. చిన్నప్ప, ఏఎస్ఐ టి.ప్రసాదరావు, ఎఎస్ఐ ఎన్. జయబాబు, ఏఎస్ఐ కె. దాతురామ్, హెచ్‌సి జె. జానయ్య, హెచ్‌సి యండి. అబ్దుల్ ఘనీ పాషా, హెచ్‌సి పి. శ్రీనివాస్ రావు (హోంగార్డ్)కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు,సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సీసీ 21 ఇ . వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి . రమేష్‌పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

- సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాశాలలో సర్వే



**కారేపల్లి, జూలై 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వే లో వెలుగులోకి వచ్చిన సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయకుమారితో చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ కళాశాలలో 7 గ్రూపులు, 14 సెక్షన్లలో 380 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తగినన్ని తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రంథాలయం, ల్యాబ్ వంటి సౌకర్యాలు కూడా ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయని, కనీసం మరో ఆరు అదనపు తరగతి గదులు అవసరమని తెలిపారు. కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత లేకుండా పోయిందన్నారు. ఆటస్థలం ఉన్నప్పటికీ అది గొర్రెలు, బర్రెల మేత స్థలంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి భవనంలో నడుస్తున్న హాస్టల్ లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని,నిర్వహణ కోసం బిల్లులు సమర్పించినప్పటికీ మెయింటెనెన్స్ నిధులు విడుదల కాకా సౌకర్యాల కల్పనలో జాప్యం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం మై నెలలు గడుస్తున్నవిద్యార్థులకు యూనిఫాం ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) బృందం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థల సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులు, తల్లిదండ్రు లను ఐక్యం చేసి ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాసంఘాల నాయకులు యనమన గండ్ల రవి, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 42 ఏళ్ల సేవకు ఘన నివాళి

- విధులకు వీడ్కోలు పలికిన సయ్యద్ అమీర్ అలీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజాసేవనే పరమావధిగా భావించి 42 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో నిజాయితీ, కర్తవ్యనిష్ఠ, ధైర్యసాహసాలతో సేవలందించిన సయ్యద్ అమీర్ అలీ అధికారికంగా పదవీ విరమణ పొందారు. సేవా కాలమంతా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన ఆయన తన విధులను అంకితభావంతో నిర్వహించి సహచరుల ప్రశంసలు, ప్రజల అభిమానాన్ని పొందారు. క్రమశిక్షణ, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలు సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందుకుని తన సేవలను మరింత గౌరవప్రదంగా నిలిపారు.ఈ సందర్భంగా సహచర అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధులు, మిత్రులు,శ్రేయోభిలాషులు సయ్యద్ అమీర్ అలీకి ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఆయన సేవలను కొనియాడారు.ఒక యూనిఫాం ఈ రోజు విశ్రాంతి తీసుకుంటోంది. కానీ ఆ యూనిఫాంలో నిలిచిన నిజాయితీ, ధైర్యం, కర్తవ్యనిష్ఠ,ప్రజాసేవ చరిత్రగా చిరకాలం నిలిచిపోతాయి. 42 ఏళ్ల అంకిత జీవితానికి హృదయపూర్వక సెల్యూట్" అంటూ పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ కోరుకున్నారు.పాల్గొన్నవారు ధర్మపత్ని సలీమా సయ్యద్ కుమారుడు: సయ్యద్ టిప్పు సుల్తాన్ కుమార్తెలు సయ్యద్ రాజియా సుల్తానాహుమేరా మొహమ్మద్ అల్లుళ్ల సయ్యద్ అహ్మద్ బాషా మొహమ్మద్ అబ్దుల్ ఘనీ కోడలు తాహిరా సుల్తాన్ మనవలు – మనవరాళ్లు రుమైజా ఫాతిమా అబ్దుల్ ముకీత్ ఉజైర్ అహ్మద్ ఎరమ్ ఘనీ ఒమర్ ఫర్హాన్ అర్యా ఫాతిమా పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి ఘన సత్కారం

- విద్యార్థులకు ఘన స్వాగతం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో శుక్రవారం రోజున వాచ్‌మెన్ పదవి విరమణ సభ, 5వ తరగతి–ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా జరిగాయి.పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వాచ్‌మెన్ పదవి విరమణ సన్మాన సభతో పాటు 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా, అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధికారులు, ధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యుటీఎఫ్ నాయకులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వి.పరమేశ్వరి మాట్లాడుతు, పారిశాల అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో సేవలందించిన వాచ్‌మెన్ లంక నాగమణి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలనతో ఆమె చేసిన సేవలు ప్రతి ఉద్యోగికి ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.అదే వేడుకను 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించి పారిశాల కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు.విద్యార్థులకు పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకొని విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని వక్తలు సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గేయాలు, వినోదాత్మక ప్రదర్శనలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదవి విరమణ పొందిన ఉద్యోగికి తన సేవా కాలపు అనుభవాలను పంచుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ యరమల స్వాతి, ఉపాధ్యాయునులు జాన్సీ, ధనలక్ష్మి, శిరీష, నాగ సత్యవతి, అరుణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జలసిరి పనులను వేగవంతం చేయండి

- డీపీఓ జి. వినోద్ కుమార్
- జలసిరి పనులపై డీపీఓ ఆకస్మిక తనిఖీలు.
- నాణ్యతతో గడువులోగా పనులు పూర్తి చేయాలి.
- నీటి సంరక్షణే గ్రామీణాభివృద్ధికి పునాది.
- అధికారులు,ప్రజల సమన్వయంతోనే లక్ష్య సాధన.
- జలసిరి పనులను వేగవంతం చేయాలని ఆదేశం.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి జూలై 31:** మండలంలోని గ్రామాల్లో చేపడుతున్న 'జలసిరి' కార్యక్రమం పనులను వేగంగా పూర్తి చేసి, ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), తిరుమలాయపాలెం మండల ప్రత్యేక అధికారి జి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన పిండిప్రోలు, బీరోలు, ఏలువారి గూడెం గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించి జల సంరక్షణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ, భవిష్యత్‌లో నీటి కొరతను నివారించడంలో జలసిరి కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, ప్రజల విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# కులాల షెడ్యూల్‌పై అవగాహన సదస్సు

- హాజరైన స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీరా లక్ష్మణ్, మండల షెడ్యూల్ కులాల అధికారి వెంకటేశ్





**బోనకల్, జూలై 31(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ మంద కరుణ సమక్షంలో కులాల షెడ్యూల్, తెగలు (ఎస్టి) హక్కులు, సంక్షేమ పథకాలు చట్టాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, షెడ్యూల్ కులాల అధికారి జ్యోతి వారి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ అజ్మీరా లక్ష్మణ్ , మండల షెడ్యూల్ కులాల అధికారి వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... భారత రాజ్యాంగంలో పొందుపరిచిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు, కుల ధ్రువీకరణ పత్రాల ప్రాముఖ్యత, ఎస్సీ / ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం అమలు, వివక్షకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు సమాచారం నమ్మకుండా అధికారులను సంప్రదించాలని సూచించారు. సదస్సులో ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, కులాల షెడ్యూల్‌కు సంబంధించిన పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె మురళి, జిపిఓ సుజాత ,వార్డ్ మెంబర్ ముత్తారపు రవి, మాజీ సర్పంచ్ కొమ్ము. కమలమ్మ, కళ్యాణపు నాగేశ్వరరావు, కంచర్ల బాబు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

**పాలేరు ఆర్.సీ జూలై31 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం లో 2027–28 సంవత్సరానికి గాను 6వ తరగతి లో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఆగష్టు 7తేదీ వరకు పెంచినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి నవోదయ విద్యాలయ సమితి (NVS) అవకాశం కల్పించిందని తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అల్పాహారాన్ని పరిశీలించిన, సర్పంచ్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధి వెంకటాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలవుతున్న విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశుభ్రమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ప్రతిరోజూ వేలాది మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందిస్తున్న విధానాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ సకాలంలో పాఠశాలకు పంపేలా సహకరించాలని కోరారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందిస్తున్న హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం అమలుకు కృషి చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి , కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి, రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరు వెంకటేశ్వరరావు, వేముల వెంకటేశ్వరరావు , మేకల రమేష్ , హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రత్న ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన పట్టణ అధ్యక్షుడుగా దేవిశెట్టి కృష్ణ

**మధిర ప్రజా జ్యోతి** మధిర మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నూతన పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దేవిశెట్టి కృష్ణ కు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు ఉపాధ్యక్షులు మరియు ప్రజా పాలన జాతీయ తెలుగు దినపత్రిక & ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ రావు చేతుల మీదుగా అయన కు చిరు సత్కారం చేయడం జరిగినది నూతన పట్టణ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన దేవి శెట్టి కృష్ణకు మధిర నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు అభినందనలు తెలిపినారు ఈ సందర్భంగా పట్నం అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ పట్టణ మున్నూరు కాపులకు మా పాలకవర్గం తరపున నేను అండగా ఉంటానని అన్ని విషయాల్లో వారికి సహాయ సహకారంగా అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మండల సెక్రెటరీ లంకె మల్ల నాగేశ్వరరావు టౌన్ కమిటీ సభ్యులు టౌన్ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామిశెట్టి నాగేశ్వరరావు, గుర్రం సురేష్, పెదిరెడ్ల సూరి, కోశాధికారి చెన్నం స్వామి, చిన్నం వెంకటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు మందడపు నాగభూషణం సిధా కృష్ణ ఇల్లూరి నవీన్, గూడేలి కిరణ్, పాలెపు వెంకటేశ్వరరావు, వీరంశెట్టి కృష్ణారావు, రావూరి రామకృష్ణ, దనిశెట్టి సంపత్ కుమార్ ,పగడాల శివ, జున్ను సుదర్శన్ రావు, నల్గొండ నరసింహారావు, కోలా కొండ, గంగిశెట్టి శీను, కాసిన శ్రీనివాసరావు, ఓరుగంటి సురేష్ కుమార్, ఎన్నికైనారు.



# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ







- **విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**
- **మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య**

**బోనకల్, జూలై 31 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థుల కు ఎఫ్ ఏ పై అవగాహన కల్పించారు. ఆ తరువాత పాఠశాలలో ఉన్న స్టోర్ రూమ్, స్టాక్ రూమ్ ను రికార్డ్స్ ను పరిశీలించి విద్యార్థులకు అందించబడుతున్న సౌకర్యలను అడిగితెలుసుకొన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భో జనం చేసారు. ఆయ న మాట్లాడుతూ .. లిప్ బేస్ బోధనతో క్వాలిటీ లెర్నింగ్ ఇంప్రూవ్ అయ్యేలా టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్ ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూ చించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అన్నారు. కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం పూర్తి చేయాలి

- **అవసరమైన నిధులు 9 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలి**
- **బిబిసి పరిధిలో ఉన్న చెరువులు కుంటలు గోదావరి జలాల తో నింపాలి**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
- **యూరియా కోరత లేకుండా సరఫరా చేయాలి**
- **రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు**

**బోనకల్, జులై 31 (ప్రజా జ్యోతి):** సీతారామ ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే ప్రధాన కాలువలు, అండర్ టేనేల్స్ నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం బోనకల్ లో రైతు సంఘం మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా లో ఉన్న సాగర్ ఆయకట్టు తోపాటు ఏన్కూరు, కామేపల్లి కారేపల్లి, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్, టి పాలెం, కుసుమంచి గార్ల, డోర్నకల్, మండలాల్లో తోపాటు ఇతర మండలాల్లో సాగు భూమి కి నీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన తొమ్మిది వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం లో మంత్రులు గత ప్రభుత్వ సమయం లో పూర్తి చేసిన పనులు ఆధారంగా తమ ఏరియా కు గోదావరి జలాల తరలింపు కు పోటిపడుతు అసలు ప్రధాన ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. తొమ్మిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసే పనులు పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తో సంబంధం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. బిబిసి పరిధిలో ఉన్న చెరువులు కుంటలు గోదావరి జలాల తో నింపాలి అని కోరారు.తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండ్డపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ లో కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ రద్దు చేసి కోరత లేకుండా సరఫరా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుద్దూరు ఉమా,మండల నాయకులు చలమల్ల హరికిషన్ రావు, గుడి పూడి వెంకటేశ్వరరావు,బొప్పాల రమేష్, ఏడునూతల లక్ష్మణ్ రావు, తాతా వెంకయ్య,మేడా గోపాల్ రావు,బిళ్ళ విశ్వనాధం,జోనబోయిన గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం ఉద్యోగుల పెన్‌డౌన్ & షట్‌డౌన్ నిరసన



**పాలేరు ఆర్.సీ జులై 31 ప్రజా జ్యోతి** వీబీ–జీ రామ్ –జీ ఉపాధి హామి పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ సంఘం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కూసుమంచి మండలం ఉద్యోగులు పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం ఉపాధి హామీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు మ. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం వెంటనే వీబీ–జీ రామ్ –జీ ఉపాధి హామి పథకం కింద పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈసీ కరుణ, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, హరి నాయక్, భవాని, శ్రీనివాస్, రవికాంత్, ఉద్యోగులు తులసీ పాల్గొన్నారు.

## ఘనంగా కలుశ ఊరేగింపు



**పాలేరు ఆర్.సీ జూలై31 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్థానిక భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ విశ్వ హిందు పరిషత్ సౌజన్యంతో శుక్రవారం అత్యంత వైభవంగా కలుశ ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఇంటింట భక్తులు కలుశం కు జలాభిషేకం చేసి, పూజలు చేశారు. భక్తులు జై శ్రీరామ్ అంటూ వీదివీదిన తిరుగుతూ స్వామివారి కలుశంను భక్తులకు దర్శనం కల్పించారు. ముందుగా రామాలయంలో కలుశంకు ప్రధాన అర్చకులు ముడుంబా శ్రీమన్నారాయణ చార్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్త కమిటి బాధ్యులు చెన్నా వెంకన్న, అంబాల సైదులు, పెండ్ర అంజయ్య, చెన్నా విజయ్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గోగుల అంజయ్య, కొండపల్లి రాములు, అంబాల సత్యనారాయణ, దొంతగాని వీరబాబు, బెజవాడ శ్రీకాంత్, మహిళా భక్తులు పాల్గొన్నారు.